## టీడీపీకి పూర్వ వైభవం తథ్యం

**గుండాల మే 27 నవభూమి:** తెలంగాణ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తథ్యమని తెలుగుదేశం పార్టీ గుండాల మండల కమిటీ నాయకుడు పేర్కొన్నారు. మంగళవారం వారు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ప్రతీ ఎటా నిర్వహించే పార్టీ మహానాడు కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కడప జిల్లాకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన పార్టీ టిడిపి అని ఎన్నో సంస్కరణలు అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్ల లా ముందుకు తీసుకుపోవడం వల్ల సమాజంలో విప్లవాత్మక మార్పులను తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిందని నాడు కేంద్రంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించి నేడు కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిందని రేపు తెలంగాణ లో ఏర్పడబోయే ప్రభుత్వంలోనూ తెలుగుదేశం పార్టీ కింగ్ మేకర్ పాత్రను పోషిస్తుందని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో టిడిపి చేసిన అభివృద్ధి ప్రతి పల్లెలో ఉందని ప్రతి పల్లెలో చెక్కు చెదరని ఓటు బ్యాంకూ ఉందని రాబోయే రోజుల్లో టిడిపికి పూర్వ వైభవం సంతరించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇల్లందుల నరసింహులు, మండల కార్యదర్శి ఇల్లందుల అప్పారావు, సీనియర్ నాయకులు వాగబోయిన పుల్లయ్య ఎస్టి సెల్ ముల్కం మల్లయ్య, ముల్కం రామకృష్ణ, వాగబోయిన ఉశార్, బీసీ సెల్ నాయకులు చీకటి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీల ఆరోగ్యం బాగుండాలన్నదే ఉప్పల వెంకటేష్ లక్ష్యం

### బిఆర్ఎస్ యువ నాయకుడు తగుల్ల కొండల్ యాదవ్







**కల్వకుర్తి,మే 27,నవభూమి:**-వెల్దండ మండలం పోతే పల్లి గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను బిఆర్ఎస్ యువ నాయకుడు తగుల కొండల్ యాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే ముఖ్యమని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ క్షేమంగా ఉంటుందన్నారు. హాలో వెంకటేష్ సేవలు మరువలేమన్నారు. ఉమ్మడి పోతేపల్లి గ్రామపంచాయతీలో మెడికల్ కిట్లను ఇతను గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాయి యాదవ్ ,కొమ్ము చిన్నవెంకటయ్య ,తాండ్ర శీను, పిరపాక లింగమయ్య ఎర్రోళ్ల సైదులు. ఒగ్గు మార్కండేయ ఉడుత బాలస్వామి . ఎగిరిశెట్టి శివ కొమ్ము వెంకటయ్య. గర్భిణీ స్త్రీలు ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## హాలో మాదిగ.. ఛలో వరంగల్'ను విజయవంతం చేయండి

### వరంగల్‌లో జరిగే ర్యాలీకి మాదిగలంతా తరలి రావాలి

### కాటారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ



**కాటారం,మే 27 నవభూమి ప్రతినిధి:**వరంగల్ లో మే 31 న నిర్వహించే హాలో మాదిగ - చలో వరంగల్ ర్యాలీ కి మండలంలోని మాధిగలంతా తరలి రావాలని కాటారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ పిలుపు నిచ్చాడు.భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ శ్రీ అవార్డు ను భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకని ఈ నెల 31 వ తేదీన వరంగల్ నగరానికి వస్తున్న మంద కృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలికేందుకు కాటారం మండలంలోని ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు,మాదిగ సోదరులంతా తరలిరావాలని మంతెన చిరంజీవి మాదిగ కోరాడు.మంగళవారం కాటారం మండలకేంద్రంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ మాదిగ జాతి ఔన్నత్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా 30 ఏళ్ల సుధీర్ఘ పోరాటాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు ను ప్రకటించడం మాదిగ జాతిని తలెత్తు కునేలా చేసిందన్నారు.అదే విధంగా మంద కృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డు రావడం యావత్తు మాదిగ జాతికే గౌరవంగా భావిస్తూ ప్రతి గడప నుండీ మాదిగ బిడ్డ తరలిరావాలని చిరంజీవి మాదిగ కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్, నాయకులు మంతెన కరుణాకర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

### వ్యవసాయ సహాయ సంచాలకులు కే. శ్రీపాల్

**మహాముత్తారం మే 27 నవభూమి:** మహాముతారం మండలం బోర్లగూడెం రైతు వేదికలో మహదేవపూర్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కే. శ్రీపాల్ ఫర్టిలైజర్ షాప్ డీలర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న తరుణంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని, లూజు పతి విత్తనాలు,హాట్ కాటన్ విత్తనాలు అమ్మ రాదన్నారు. ఎమ్మార్పీ రేటుకు మించి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డ్ , నేమ్ బోర్డ్, పే స్లిప్పులు మెయింటెన్ చేయాలన్నారు. విత్తనాలు,ఎరువులు కృత్రిమ కొరత సృష్టించాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గడ్డం అనూష , వ్యవసాయ విస్తరణ అధికారులు శివకృష్ణ, శశివర్ధన్, ప్రవళిక, డీలర్స్ పాల్గొన్నారు.



# కేసీఆర్ మీ ఆటలు ఇక సాగవు..మీ ఆట కట్టిస్తాం: భట్టి

◆ కెసిఆర్ ఇక సాగవు మీ ఆటలు, రాష్ట్ర ప్రజలకు అంతా అర్థమయింది ◆ కెసిఆర్ హయాంలో మాట్లాడడానికి హక్కు లేదు.అడిగితే ఆనాడు అరెస్టులు. ఖానాపూర్ సభలో భట్టి

**కల్వకుర్తి,మే 27 నవభూమిన్యూస్ :**పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి నీళ్లు ఇవ్వాలనేది ప్రజా ప్రభుత్వం ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.సోమవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకోనపల్లి మండలం ఖానాపురం గ్రామంలో పలు విద్యుత్తు సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద పెండింగ్లో ఉన్న రిజర్వాయర్ల కు భూ సేకరణకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేస్తామని తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు ఏనాడైనా నీళ్లు తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని గుర్తు చేశారు. జూరాల, కోయిల్ సాగర్, నెట్టెంపాడు, శ్రీశైలం ఎత్తిపోతల నేడు పాలమూరు రంగారెడ్డి అన్ని కాంగ్రెస్ హయాంలో ప్రారంభించి పూర్తి చేసినవే అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు 70 వేల కోట్లు ఖర్చు చేస్తుంది, కేవలం రైతుల సంక్షేమం కోసం 45 వేల కోట్లు వెచ్చిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కెసిఆర్ హయాంలో ఇల్లు లేక, కరెంటు, సబ్ స్టేషన్లు,తిండి లేక పేద, మధ్యతరగతి వర్గాలు ఇబ్బందులను ఎదుర్కొన్నాయని వివరించారు.పరాడు కేసీఆర్ హయాంలో మాట్లాడే హక్కు కూడా లేదు,ఇబ్బందులను స్వేచ్ఛగా ఒకరికి చెప్పుకునే పరిస్థితి లేదు అడిగిన మాట్లాడిన అరెస్టులు,సభ పెట్టి చెబుదామంటే హౌస్ అరెస్టులు చేశారని ఆనాటి సంఘటనలను డిప్యూటీ సీఎం వివరించారు.ఆ దయ్యాలన్నిటిని వదిలించుకొని ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని గత ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసిన మేం ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.మాది పాలకుల కోసం దోపిడీ చేసే ప్రభుత్వం కాదని రూపాయి రూపాయి కూడా పెట్టి సంపద సృష్టిస్తాం ప్రజలకు పంచుతాం అన్నారు.కెసిఆర్ ఇక మీ ఆటలు సాగవు రాష్ట్ర ప్రజలకు అంత అర్థమయింది ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే అప్పుల పాలు చేసి నేడు ప్రతినెల మీరు చేసిన అప్పులకు 6500 కోట్లు చెల్లించాల్సిన దుస్థితి నెలకొందని డిప్యూటీ సీఎం తెలిపారు.అప్పుల భారం లేకపోతే ప్రజా ప్రభుత్వం మరెన్నో బ్రహ్మాండాలు చేసేది అన్నారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఏమాత్రం తగ్గనివ్వం, దేశంలోనే



తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం అని డిప్యూటీ సీఎం ధీమా వ్యక్తం చేశారు.కాళ్లల్లో కట్టెలు పెడితే ఆగిపోయే ప్రభుత్వం మాది కాదు అన్నారు.కెసిఆర్ ఆయన కుటుంబం అదిరింపులు,బెదిరింపులకు ఎవరు భయపడరని తెలిపారు.లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాలేశ్వరం నుంచి, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి పది సంవత్సరాల్లో ఒక్క నది నుంచి చుక్కనీరు రైతుల పొలాలకు తీసుకురాలేదని అన్నారు.రాష్ట్ర రైతాంగం పై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ప్రేమ ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తూనే కొత్తగా సన్నధాన్యానికి క్వింటాకు మద్దతు ధర 500 చొప్పున చెల్లిస్తున్నాం పది సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వం రైతులకు బోనస్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.సన్నధాన్యం బోనస్ కింద రాష్ట్ర ప్రభుత్వం 1800 కోట్లు



ఖర్చు చేస్తుందని తెలిపారు.రైతుల ఇన్సూరెన్స్ కోసం 1,589 కోట్లు ఖర్చు చేస్తున్నాం 10 సంవత్సరాల్లో కెసిఆర్ ఈ పని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల పాటు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నాం ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన ప్రతి సంవత్సరం 11,496 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని వివరించారు.భూమిలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ప్రతి సంవత్సరం 12,000 వారి ఖాతాలో జమ చేస్తున్నాం ఇందుకు గాను ప్రభుత్వం 600 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.రైతు భరోసా కింద 2000 అదనంగా పెంచి ప్రతి సంవత్సరం 17,530 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఖర్చు చేస్తుందని తెలిపారు.గత పాలకులు 10 సంవత్సరాల్లో లక్ష రూపాయల రుణమాఫీని ఒకేసారి చేయలేక 25 వేలు నాలుగు దఫాలుగా చెల్లిస్తే అది వడ్డీలకే సరిపోయిందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే 22 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు.మరి పది సంవత్సరాల్లో కెసిఆర్ ఎందుకు రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో లబ్ధిదారులందరికీ తెలుసునని డిప్యూటీ సీఎం అన్నారు.ఫామ్ హౌస్ లో పడుకొని నష్టం జరిగిందని అంటున్నారు నష్టం





నీకు జరిగింది కేసీఆర్, కవిత చెప్పిన దెయ్యాలకు జరిగిందని డిప్యూటీ సీఎం అన్నారు.11,496 కోట్లు చేయిత పథకం కింద ప్రతినెల పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్నాం,ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం కోసం మహాలక్ష్మి పథకం కింద 3600 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని తెలిపారు. మూసేస్తారు అనుకున్న ఆర్టీసీ ఈ పథకం మూలంగా లాభం లోకి వచ్చి అత్యంత ఆరోగ్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం మూలంగా ప్రస్తుతం గ్రామాల్లో 85 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లు చెల్లించే అవసరం లేకుండా పోయిందన్నారు వారి పక్షాన ప్రభుత్వమే 2,400 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని వివరించారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంచాం ఫలితంగా 90 లక్షల కుటుంబాలకు రద్దు చేకూరింది ఈ పథకానికి 1000 కోట్లు ఖర్చు పెడుతున్నామని డిప్యూటీ సీఎం వివరించారు.ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి సంవత్సరం ఐదు లక్షల ఇళ్ల నిర్మాణానికి ఒక్కో సంవత్సరం 22,500 కోట్లు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఖర్చు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాము,దేశంలో ఒకే ఒక రాష్ట్రం అది తెలంగాణ ఈ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. 500లకే గ్యాస్ సిలిండర్ పథకానికి 720 కోట్లు వెచ్చిస్తున్నామని వివరించారు. మరో 44 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలకు త్వరలో జీవో జారీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను 25 ఎకరాల్లో 200 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్నట్లు డిప్యూటీ సీఎం వివరించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 40 శాతం డైట్ చార్జీలు 25% కాస్మోటిక్ చార్జీలు పెంచాం అన్నారు.

### ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

◆ ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనను వేగవంతం చేయాలి ◆ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్






**జనగామ నవభూమి ప్రతినిది మే27 :**ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పికేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం, జిల్లాకేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) ఎల్ఆర్ఎస్,ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ,.ఆయా మండలాలు పురపాలిక వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ వివరాలపై క్షుణ్ణంగా చర్చించి, దిశానిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్వరగా పూర్తి చేయాలని ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్స హించాలన్నారు. ఈనెల31వ తేదీ వరకు ఎక్కువ మొత్తంలోదరఖాస్తులక్రమబద్ధీకరణ చేపట్టాలని ఆదేశించారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వప్రధాన ఆశయమని స్పష్టంచేశారు.ఈపరిశీలనను మరింత వేగవంతం చేయాలని.క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ మార్గ దర్శకాలను పాటిస్తూపొరపాట్లుజరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేస్తూ గడువు లోగా సర్వే పూర్తి చేయాలని సూచించారు.అదే విధంగా ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. గ్రామంలో ఎక్కడా నీరు నిలువ లేకుండా చూసుకోవాలని తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎక్కడాకూడా ఇబ్బందులు తలెత్త కుండా చూసుకోవాలన్నారు. పైప్ లైన్లలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే సరిచేయించా లని సూచించారు. ప్రతిరోజూ గ్రామాల్లో సేకరించే చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి, సెగ్రిగేషన్ చేయించాలన్నారు. కంపోస్టు ఎరువుతయారుతోవిక్రయించాలని వివరించారు. అలాగే పర్యావరణాన్ని పరి రక్షించేందుకు గాను ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అటువంటి ప్లాస్టిక్ వస్తువులను ప్రజలవద్ద నుంచి ప్రత్యేకంగాసేకరించి ప్లాస్టిక్ వాడకం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు.ఈసమీక్ష సమావేశంలో డీపీఓ స్వరూప, ఎంపిడిఓ సంపత్ కుమార్, తది తరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు మంత్రివర్గంలో చోటు కల్పించి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి




**మిర్యాలగూడ నవభూమి, మే 27:-** కాంగ్రెస్ పార్టీతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమ అభివృద్ధి సాధ్యపడుతుందని మెజారిటీ ముస్లింల ఓట్లతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మంత్రివర్గంలో ముస్లింలకు స్థానం కల్పించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సంచార ముస్లిం సంక్షేమసంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ షేక్ మౌలాలి అన్నారు. మంగళవారం మాడ్గులపల్లి మండల కేంద్రం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాదిన్నర గడిచిన మంత్రి వర్గంలో నేటికీ ముస్లిం సామాజిక వర్గానికి స్థానం కల్పించకపోవడం శోచనీయమన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగ, సామాజిక, రాజకీయ రంగాలలో అత్యంత వెనకబడి ఉన్న ముస్లిం మైనార్టీలను అభివృద్ధి వైపు తీసుకెళ్లాలంటే ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి రాష్ట్ర మంత్రి వర్గంలో ఉండితీరాలన్నారు. ముస్లింల సంక్షేమం అభివృద్ధి హక్కుల సాధన కొరకు పాటుపడుతున్న ఎమ్మెల్సీ విద్యావంతులు, సామాజిక వేత్త, పత్రిక ఎడిటర్ అమిర్ అలీ ఖాన్ ను మంత్రివర్గంలోకి తీసుకోని కాంగ్రెస్ పార్టీకి ముస్లింల పై ఉన్న చిత్తశుద్ధిని చాటు కోవాలన్నారు. ఈవిషయమై సంచార ముస్లిం సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్రతి నిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చెర్మన్ లు, ఇతర పెద్దలను కలిసి వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

## చిలుక ప్రవీణ్‌పై కేసు నమోదు చేయాలి: వక్ఫ్ బోర్డు పరిరక్షణ కమిటీ డిమాండ్



**మహబూబాబాద్ టౌన్ మే 27, నవభూమి ప్రతినిధి:** ప్రవక్త హజ్రత్ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూ-న్యూస్ యూట్యూబ్ జర్నలిస్టు చిలుక ప్రవీణ్‌పై కేసు నమోదు చేయాలని జిల్లా వక్ఫ్ బోర్డు పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఎక్బాల్ డిమాండ్ చేశారు. ప్రవీణ్ చేసిన వ్యాఖ్యలు అసభ్యంగా ఉండటంతో పాటు సభ్యసమాజం సహించలేని విధంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మతసామరస్యానికి, సమాజ శాంతికి భంగం కలిగించేలా ఉండటమే కాకుండా ముస్లిం సమాజ మనోభావాలను తీవ్రంగా గాయపరిచేలా ఉన్నాయని విమర్శించారు.ఇస్లాం ధర్మాన్ని అవమానించేలా చేసిన ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట భారీ సంఖ్యలో ముస్లింలు, ముఫ్తీలు, మత పెద్దలు, మసీదుల ఇమాములు, మౌజనులు, యువకులు చిలుక ప్రవీణ్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. మహమ్మద్ ఎక్బాల్ ఆధ్వర్యంలో పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్, ముఫ్తీ ఆలంగీర్, హాఫీజ్ అబ్దుల్ హమీద్, సయ్యద్ అహ్మద్ రిజ్వీ, మహమ్మద్ వాహెద్, అసద్ అలీ ఖాన్, ఫజల్, షేక్ చాంద్, సాబీర్ హుస్సేన్, నదీమ్ ఖాన్, జాకీర్, ముబీన్, ఇలియాస్, ఇర్ఫాన్, సయ్యద్ గోలి ఇమామ్, గయాస్, షౌకత్ అలీ, అలీం, షకీల్, షంషా తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లుకు సన్మానం



**మహాముత్తారం మే27 నవభూమి:** శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ ముక్కెర రాజమల్లును రాష్ట్ర దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి కలెక్టర్ శైలజ రామయ్యర్ ఘనంగా సన్మానించారు. కాళేశ్వరంలో 12 రోజుల పాటు అత్యంత వైభవంగా సరస్వతి పుష్కరాలు నిర్వహించటంలో విశేష కృషి చేసిన సందర్భంగా రాజమల్లును మేడం అభినందించారు. తనపై నమ్మకంతో దేవదాయ శాఖలో డైరెక్టర్ పదవి ఇచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు మరియు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు కు ముక్కెర రాజమల్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ చేయూత



**పాలకుర్తి నవభూమి మే 27 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన,దామెర మహేందర్ ఇటీవలే మృతి చెందగా,ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మంగళవారం పరామర్శించి,బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా నిచ్చి, అనంతరం బాధిత కుటుంబానికి స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బిర్రు సోమేశ్వర్, ముస్కు కేశవరావు, ఏదునూరి మదర్, తోడుసు మల్లేష్, జక్కుల రాజు, అనంతుల పురుషోత్తం, యార రాజు, బిర్రు వెంకటేశ్వర్లు, అనుముల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పట్టణ కార్యదర్శిగా బూర వెంకటేశ్వర్లు...



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట పట్టణ సిపిఐ కార్యదర్శిగా పట్టడానికి చెందిన బూర వెంకటేశ్వర్లు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగిన సిపిఐ పట్టణ నాలుగో మహాసభలో తనతో కలిపి 22 మంది కౌన్సిల్, మరియు పట్టణ కార్యవర్గ సభ్యులుగా బూర వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, దోరేపల్లి శంకర్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, నిమ్మల ప్రభాకర్, రేగటి లింగయ్య, అనంతుల మల్లేశ్వరి, గూగులోతు రాజారాం, దీకొండ శ్రీనివాస్, పెంద్ర కృష్ణ, ఎన్ సి సైదులు, ఎండి పాషా, దంతాల పద్మ రేఖ తో కలిపి14 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్

**ఖమ్మం నవభూమి మే 27:** ఖమ్మం నగరంలో కమాన్ బజార్లో మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ కరణం పరిణితి, రాష్ట్ర నాయకులు బాదంపూడి ప్రవీణ్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఖమ్మం కన్వీనర్, మారుతి వీరభద్ర ప్రసాద్, ఖమ్మం జిల్లా కన్వీనర్ మందా సరస్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ కరణం పరిణీతి మాట్లాడుతూ దేశానికి బలమైన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశముందుకు పయనిస్తున్నదని దేశంలో వివిధ ప్రాంతాల్లో ఒక్కొక్కసారి ఎన్నికలు జరగడం వల్ల కొన్ని కోట్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు. సంవత్సరంలో 365 రోజులలో, 165 రోజులు ఎన్నికల కోడ్ పేరుతో ప్రభుత్వ పనులకు అంతరాయం కలుగుతుందన్నారు. జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో తరచుగా ఎన్నికలు రావడం వలన, ప్రజాధనం వేల కోట్ల ధనం వృధా అవుతుందని, ప్రభుత్వ పథకాలు కూడా ఎన్నికల కోడ్ తో ప్రజలకు అందుకోలేకపోతున్నారన్నారు ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వన్ నేషన్, వన్ ఎలక్షన్ మనమందరం సహకరించాలని ప్రజలలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా కన్వీనర్ మందా సరస్వతి మాట్లాడుతూ కాశ్మీరులో ఉగ్రవాద దాడి జరిగిన తర్వాత, భారత ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పారని, దేశ సమగ్రత భూ సమైక్యతకు మోడీకి మనమందరం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశానికి ఎంతో అవసరమని గత పాలకులు చేసిన చట్టాల వల్ల, కొన్ని కోట్ల ప్రజాధనం వృధా అయ్యిందని చెప్పారు. ప్రధాని మోడీ తీసుకువచ్చిన ఈ చట్టం దేశ అభివృద్ధికి తోడుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ తుమ్మ శివ, మహిళా నాయకురాలు, స్వర్ణ, నీలిమా తదితరులు పాల్గొన్నారు.



## అమావాస్య సందర్భంగా దాతల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ




**పాలకుర్తి నవభూమి మే 27 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు,చెన్నూరి వెంకటేశ్వర్లు,మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము,ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ..అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు.అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది. అన్నదానం చేయడం ద్వారా, మనగత కర్మలను తొలగించవచ్చుని, అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి అన్నారు.అన్నదానం ద్వారా ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని అన్నారు.ప్రతి నెల అమావాస్య రోజున పాలకుర్తి మండల కేంద్రంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్,చెన్నూరి దిలీప్,ఆవిరినేని పోతన రావు,అల్లాడి వాసవి,ఉప్పల సాయి,పాల్గొన్నారు.

## లేడీ కిలాడి రోజోక చోట సెల్ ఫోన్ల చోరీ

### డాక్టర్, ఐఏఎస్, పోలీస్ అధికారి కూతురు అంటూ మగవారిపై వలపు వల

**మిర్యాలగూడ నవభూమి, మే 26:-** ఆ లేడి మహా కిలాడి... పుట్టింది గిరిజన తండా అయినా మనుషులను మాటలతో మాయ చేయటం, పురుషులకు వలపు వలవేసి దోచేయటం, తరచూ మకాం మారుస్తూ స్నేహంగా నటిస్తూ విలువైన సెల్ ఫోన్ లు కొట్టేయడం మరోచోటికి మకాం మారటం నిత్యకృత్యాలుగా మారాయి. రాష్ట్రంలో హైదరాబాద్ నల్గొండ సహా అనేక చోట్ల కేసులు నమోదైనాయి. తన బుద్ధి మార్చుకోకుండా తిరిగి అలాంటి పనే చేస్తూన్న మాయదారి లేడి ఆట కట్టించారు మిర్యాలగూడ పోలీసులు. మిర్యాలగూడ మండలం లావుడితండాకు చెందిన సరిత అలియాస్ డాక్టర్ ప్రత్యూష ఐఏఎస్ ను మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ చేశారు. సదరు మహిళ పట్టణంలోని బోటింగ్ పార్క్, హౌసింగ్ బోర్డ్, రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో అద్దె ఇంట్లో ఉంటూ సమీప మహిళలతో పరిచయం పెంచుకొని అతని చూసి వారి సెల్ ఫోన్లు కొట్టేయడంతో బాధితుల ఫిర్యాదుపై సరితను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆమె నుండి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సిఐ మోతిరామ్ తెలిపారు. కాగా విచారణలో కిలాడీ లేడీ గురించి విస్తు పోయే నిజాలు బయటపడినట్లు విశ్వసనీయ సమాచారం. సరితపై మలక్ పేట, చైతన్యపురి, ఉప్పల్, నల్గొండలో పలికేసులు నమోదైనట్లు సమాచారం. తాను పోలీస్ అధికారి పోతున్నట్టు ఏడాది క్రితం ఓ వైద్యున్ని బ్లాక్ మెయిల్ చేసి ఐదు లక్షలు వసూలు చేసినట్లు సమాచారం. మూడు రోజుల క్రితం 100 కాల్ ద్వారా వనస్థలిపురం పోలీసులను సరిత ముప్పు తిప్పలు పెట్టినట్లు, డీఎస్పీ సతీమణి అంటూ ఖాకీలకు నమ్మించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎట్టకేలకు మిర్యాలగూడ పోలీసులు కిలాడీ లేడీ ఆట కట్టించి కటకటాల వెనక్కి నెట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారూ.

## అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది: సామినేని ప్రమీల



**కోదాడ మే 27(నవభూమి ప్రతినిది):** సృష్టిలో అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు.మంగళవారం పట్టణంలోని స్థానిక శనగల రాధాకృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సయ్యద్ బాబా పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమెపాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అన్యం పుణ్యం తెలియని దివ్యాంగుల మధ్య సయ్యద్ బాబా పుట్టినరోజు జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. సయ్యద్ బాబా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరుపేదలను ఆదుకుంటూ తన దయాగుణాన్ని చాటుకుంటన్నారని తెలిపారు . ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే వేడుకలకు లక్షల రూపాయలు ఖర్చు చేసే దానికంటే దివ్యాంగులకు ఒక రోజు అన్నదానం చేయటం ఎంతో పుణ్యమని తెలిపారు కోదాడ ప్రాంతంలో శుభకార్యాలయాలను దివ్యాంగుల మధ్య జరుపుకుంటే వారికి ఒకరోజు భోజనం పెట్టే వారవుతారని అది పుణ్యకార్యము అని తెలిపారు. అలాగే అన్నదాత సయ్యద్ బాబా మాట్లాడుతూ తన సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు కేటాయిస్తూ నిరుపేదలను ఆదుకుంటున్నానని అలాగే దివ్యాంగుల ఆశ్రమ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్లు మదార్ సాహెబ్, తిపీరి శెట్టి సుశీల రాజు, కైలాస్వామినాయక్, ఆశ్రమం నిర్వాహకులు శనగల రాధాకృష్ణ సిబ్బంది దివ్యాంగులు పాల్గొన్నారు.



# లక్ష మందికి అన్నదానం

◆ పుష్కరాలలో లక్ష మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ ◆ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి అన్నదాన నిర్వహణ కమిటీ చైర్మన్ పవిత్రం శ్రీనివాస్




**కాటారం,మే 27 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సరస్వతి పుష్కరాలు సోమవారంతో విజయవంతంగా ముగిశాయి.వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థ వారి ఆద్వర్యంలో తేది.15/05/2025 నుండి తేది.26/05/2025 వరకు 12 రోజులు సరస్వతి పుష్కరాలకు వస్తున్న భక్తులకు సుమారుగా ఒక లక్ష మంది పై చిలుకు భక్తులకు అల్పాహారం,అన్న ప్రసాద వితరణ చేసినట్లు అన్నదాన నిర్వహణ కమిటీ చైర్మన్ పవిత్రం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశాడు.ఈ సంధర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ... ముందుగా ఇంత మంచి అవకాశం నాకు కల్పించిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ కు ధన్యవాదాలు తెలియజేస్తూ,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నిర్వహణ కమిటీ సభ్యులు,ఆర్య వైశ్యుల సహాయ సహకారాలతో సరస్వతి పుష్కరాలలో 12 రోజులు ఏ ఒక్క భక్తునికి ఇబ్బంది లేకుండా ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఏకధాటిగా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని,సుమారుగా లక్షకు పై చిలుకు పుష్కర భక్తులకు బోజన సౌకర్యం కల్పించామని తెలియజేశాడు.తేది.15/05/2025 రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీదర్ బాబు చేతుల మీదుగా ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపాడు.ఏదో పెట్టినమా దులుపు కున్నమా అనే రీతిలో కాకుండా క్వాలిటీ ఫుడ్ కల్పించామని,శుభ కార్యాల్లో పెట్టే విధంగా ఏర్పాటు చేశామని,రుచి కరమైన భోజనం,అల్పాహారం అందించామని అన్నారు.పలు శాఖల అధికారులు కూడా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి అన్నదాన ప్రదేశానికి వచ్చి బోజనాలు చేశారని,పలు శాఖల అధికారుల నుండి మన్ననలు పొందడం జరిగిందని,ఫుడ్ ఇన్ స్పెక్టర్లు కూడా వంట శాల, గోధాం,డైనింగ్ హాల్ ను,వంటలను తనకీలు నిర్వహించి ,ప్రశంసించారు అని తెలిపాడు.పలు పార్టీల నాయకులు,ఎమ్మెల్యే లు,ఎంపీలు,అ ఎఅధికారులు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారని తెలిపాడు. సరస్వతి పుష్కరాలలో ప్రతిరోజూ పదివేల మంది భక్తులకు క్వాలిటీతో కూడుకున్న బోజన సౌకర్యం కల్పించింది వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థే నని గర్వంగా చెప్పారు.ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించ డానికి సహాయ సహకారాలు అందించిన వాసవి క్లబ్స్ ప్రతినిధులకు,ఆర్యవైశ్య బంధు మిత్రులకు, ఇంకా ప్రత్యక్షంగా,పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేసారు.వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆద్వర్యంలో నిర్వహించిన అన్నదాన నిర్వహణ కమిటీ సభ్యులు ముక్త శ్రీనివాస్,రేణుకుంట్ల శ్రీనివాస్, కటుకం హరీష్,బాల సంతోష్,అకిరాల శ్రీనివాస్, జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అన్నదాన కార్య క్రమంలో సేవకు వచ్చి విజయవంతం చేసిన సేవకులకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.

## కామ్రేడ్ పిడిఎస్‌యు లింగన్నకు విప్లవ జోహార్లు



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**విద్యార్థి హక్కులకై అవిశ్రాంతంగా ఉద్యమించి, పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేసిన కామ్రేడ్ వీరబోయిన లింగయ్య అకాల మరణం ప్రగతిశీల విద్యార్థి, యువజన ఉద్యమాలకు తీరని నష్టం ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తూ సంతాపాన్ని తెలియజేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి మాట్లాడుతూ, విద్యార్థి హక్కులకై అవిశ్రాంతంగా ఉద్యమించి, పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేసిన కామ్రేడ్ వీరబోయిన లింగయ్య అకాల మరణం ప్రగతిశీల విద్యార్థి, యువజన ఉద్యమాలకు తీరని నష్టం సూర్యాపేట జిల్లా విప్లవ విద్యార్థి ఉద్యమ చరిత్రలో నీకంటూ ఓ పేజీ రాసుకున్నావు, అసమానతలు లేని నూతన సమాజంకై విప్లవోద్యమాన్ని ఉధృతలూగించిన జన్ను బాయ్ పుట్టిన గడ్డపైనే జన్మించి కామ్రేడ్ జన్ను స్ఫూర్తితో విప్లవోద్యమం వైపు అడుగులు వేశావు. విద్యార్థి నాయకుడిగా కుల, మత రహిత సమాజం కోసం, దోపిడీ లేని, ఒక మనిషిని మరో మనిషి దోచుకోవడానికి వీలులేని సమాజం కోసం జరిగే నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వామ్యం అయ్యావు.పీడిత ప్రజల విముక్తి పోరులో ఎర్రజెండానే ఏకైక మార్గంగా భావించి నమ్మిన విలువల కోసం పనిచేశావు, పాలకుల ప్రలోభాలకు తలవంచకుండా ప్రశ్నించే తత్వానికి పదును పెట్టాడు . నీ లక్ష్యం పరిపూర్తి కాకుండానే పుట్టెడు సోకాన్ని ఉద్యమ సహచరులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు మిగిల్చి నిస్క్రమించావు. అమరుడా ఓ లింగన్న నీఆశయ సాధనకై కడవరకు విప్లవ కమ్యూనిస్టుగా దోపిడి రహిత సమాజంకై ఉద్యమిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో, పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు మందడి శ్రీధర్, పవన్ మహేష్ నవీన్ వినయ్ రాకేష్ భరత్ ప్రవీణ్ కిరణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### త్వరలో వరంగల్‌లో


## సీజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

◆ వరంగల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎంపీ ◆ దశాబ్దంగా పెండింగ్లో ఉన్న సమస్యలకు పరిష్కారం ◆ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబ సభ్యులు ◆ వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య



**జనగామ నవభూమి ప్రతినిది మే 27 :**వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్న్ ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను మంగళవారం విజ్ఞప్తి చేశారు. గత పార్లమెంట్ సమావేశాల్లో సైతం వరంగల్లో వెల్ నెస్ ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం దృష్టికితీసుకువెళ్లారు. ఈమేరకుకేంద్రఆరోగ్య మంత్రిత్వశాఖ త్వరలోనే వరంగల్ సెంటర్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారని ఎంపీ వివరించారు. వరంగల్‌తో సహా దేశవ్యాప్తంగా 22 కొత్త సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపినట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు అదనపు కార్యదర్శి రోలీసింగ్ లేఖను రాసారు.ఈసెంటర్ల పనితీరును ప్రారంభించేందుకు అవసరమైన పోస్టుల సృష్టికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) నుండి ఆమోదం లభించిందని లేఖలో పేర్కొన్నారు అయితే, ఈప్రతిపాదనను ఆర్థిక అనుమతి కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ (డీఓఈ)కు పంపగా, కొన్ని వివరణలు కోరుతూ ఫైల్ పంపారని ఎంపీకి అదనపు కార్యదర్శి వివరించారు. ప్రస్తుతం ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈస్పష్టీ కరణలపై పనిచేస్తోందని ఈవిషయం పరిశీలనలో ఉందన్నారు. వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ద్వారా వైద్య చికిత్సలు వ్యాధి నిర్ధారణ తదితర సదు పాయాలు కలగడంతో ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉద్యోగ కుటుంబాలకు వైద్య ఆరోగ్య సంబంధిత సౌకర్యం లభిస్తుందని తెలియజేశారు. జిల్లాలో వెల్ నెస్ సెంటర్ కొరకు కృషి చేస్తున్న ఎంపి డా. కడియం కావ్యకి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రులు,జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష



**జనగామ నవభూమి ప్రతినిది మే 27 :**ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి పలు అంశాలు ప్రస్తుత వాతావరణ ,ఋతుపవనాలు, వర్షకాలం పంటల సాగు, ప్రణాళిక తదితర అంశాలపై హైద్రాబాద్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనరసింహ,తుమ్మల.నాగేశ్వర రావు,పొంగులేటి శ్రీనివాస్రెడ్డిలతో వివిధ ప్రాంతాల నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులు మంగళవారం పాల్గొన్నారు ఈసందర్భంగా. వారితో కలిసి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహి%శీ%చారు.ఈవీడియో కాన్ఫరెన్స్ లో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, డిఆర్డీఓ, మార్కెటింగ్, సివిల్ సప్లై, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.





## సరస్వతి పుష్కరాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీమల సందీప్



**కాటారం,మే 27 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరస్వతి పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది.ఈ నెల 15 నుండి 26 వ తేదీ వరకు జరిగిన సరస్వతి నదీ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించి నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా యూత్ కాంగ్రెస్ పార్టీ పక్షాన మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్ ధన్యవాదాలు తెలియజేసాడు.పుష్కరాల నిర్వహణలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ లు చూపిన చొరవ ప్రత్యేక కృషి అభివృద్ధి కోసం 35 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం పట్ల చీమల సందీప్ హర్షం వ్యక్తం చేశాడు.సరస్వతి పుష్కరాలు విజయ వంతంలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులకు,సిబ్బందికి, పాత్రికేయులకు,భక్తులకు అభినందనలు తెలియజేసాడు.ప్రభుత్వ శాఖల అధికారులు విధుల నిర్వహణలో నిబద్ధత,సమగ్ర ప్రణాళిక,అవిశ్రాంత కృషి వల్ల 30 లక్షల మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి క్షేమంగా ఇంటికి చేరినట్లు తెలిపాడు.ఇదే స్ఫూర్తితో రాబోయే కాలంలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. సరస్వతి పుష్కరాలు నిర్వహించడం,కాంగ్రెస్ పార్టీ ద్వారా శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్య క్రమాలు నిర్వహించడం అభినందనీయం అని అన్నాడు.

## ప్రవక్త మహమ్మద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రవీణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

### డిఎస్పి రాజశేఖరరాజు, సబ్ కలెక్టరేట్‌లో ఉల్మా వినతిపత్రాలు





**మిర్యాలగూడ నవభూమి మే 27:-** ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ యూ ట్యూబ్ లో ప్రసారం చేసి ముస్లింల మనోభావాలను దెబ్బ తీసిన చిలకా ప్రవీణ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని, యు న్యూస్ యూ ట్యూబ్ చానల్ ను రద్దు చేయాలని కోరుతూ మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖరరాజుకు, సబ్ కలెక్టరేట్ డిప్యూటీ తహశీల్దార్ చాంద్ కు మంగళవారం సమర్పించిన వినతిపత్రంలో మిర్యాలగూడ జమైతే ఉలేమా నియోజకవర్గ బాధ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యు న్యూస్ ఛానల్ లో చిలుకా ప్రవీణ్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అనుచిత వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ అతని యూట్యూబ్ ఛానల్ ని రద్దు చేయాలని కోరుతూ అతని మీద 295 సెక్షన్ కింద అతనిపై తీసుకోవాలని కోరారు. అతను భారత రాజ్యాంగంలోనీ ఆర్టికల్ 25, 26, 28 ను ధిక్కరించారని ఆరోపించారు. ఇలాంటి వారితో, ఇలాంటి చానెల్ తో ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కుల, మతాల మధ్య వర్గ వైషమ్యాలు సృష్టించేలా ఉన్నాయనీ వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉలేమా నియోజకవర్గ బాధ్యులు మౌలానా వలియుల్లా, ముఫ్తీ ఇమ్రాన్, ముఫ్తీ ఉమర్ అఖిల్, ముఫ్తీ సలీం, ముఫ్తీ నజ్ముద్దీన్, మౌలానా అబ్దుల్ మన్నాన్, మౌలానా అతాఉర్రహమాన్, ఎఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్, అమీర్ షరీఫ్, బిఎంపి పట్టణ అధ్యక్షుడు మొహసిన్, మర్కజ్ పాషా, మస్తాన్.

## ఎరువుల, విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ, పోలీసు శాఖాధికారులు






**మిర్యాలగూడ నవభూమి మే 27:-** మిర్యాలగూడ పట్టణం, మండల ప్రాంతాలలోనీ విత్తనాల దుకాణాలు, ఎరువుల దుకాణాలను మంగళవారం పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులుపి తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి డి. సైదానాయక్ తో కలిసి పోలీసు శాఖ నుండి ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్.మోతిరాం, ఎస్ఐ సైదిరెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ రాంనర్సయ్య, రూరల్ ఎస్ఐ లక్ష్మయ్యలు సంయుక్తంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో రికార్డులను బిల్ బుక్కులను ఇన్వాయిస్లను తనిఖీ చేసి నకిలీ విత్తనాల నిర్మూలనకు, ఎవరైనా విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బిల్ బుక్కులు రికార్డులు స్టాక్ రిజిస్టర్లు అన్ని సక్రమంగా నిర్వహించాలని వారిని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదేశించారు. డీలర్లు ఎంఆర్పికి మించి విత్తనాలు విక్రయించరాదని ఆదేశించారు. ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే వారిపై శాఖాపర చర్యలు తీసుకొని వారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు?

## రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు.. హాజరైన దరఖాస్తుదారులు

**మంగపేట, మే 27(నవభూమి ):**ములుగు జిల్లా మంగపేట మండల ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు జరిగాయి.మండలంలో యూనియన్ బ్యాంకు వారీగా 476 మందికి గాను 363 మంది హాజరయ్యారు. 113 ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు. హాజరైన దరఖాస్తు దారులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, బ్యాంక్ ఖాతా పుస్తకం, విద్యార్హత సర్టిఫికెట్ లు అందజేశారు. ఎంచుకున్న వ్యాపార వివరాలు తెలియజేసి సంబంధిత పత్రాలపై సంతకం చేశారు. ఒక సెట్ జిరాక్స్ పత్రాలు అందజేశారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్,ఎంపిడివో భద్రు , వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇర్ప వంశం వారి ఇలవేల్పు శిర్రాజు బాలరాజు జాతర ఆహ్వానం



**గుండాల మే 27 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఇరప ఇలవేల్పుల జాతర జూన్ 8 నుండి 11 వరకు జరుగుతుంది. ఈ జాతరను ఇర్ప వంశం వాళ్లు జయప్రదం చేయాలని గుండాల మండలం శెట్టిపల్లి గ్రామంలో ఇర్ప వంశం కు చెందిన గ్రామ పెద్దమనిషి ఇర్ప భూమయ్య పటేల్, ఇర్ప రాజేంద్రప్రసాద్, పూజారి ఇరప కృష్ణ తో పాటుగా ఇర్ప వంశమునకు చెందిన వారు పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ దేశ మూల వాసులైన ఆదివాసులు నేటి ఆచార సంప్రదాయాలకు కొలమానంగా, నీతి నిబద్ధత నియమాలను పాటిస్తూ అన్యాయాలకు దూరంగా న్యాయాలకు దగ్గరగా జీవిస్తున్న ఈ సమాజంలో గుర్తింపు పొందినటువంటి ప్రత్యేకమైన స్థానం ఆదివాసీలకే అరుదు. ఈ క్రమంలో ప్రతి సంవత్సరం జూన్ నెలలో జరుగు శిర్రాజు జాతరను జయప్రదం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. సిర్రాజు మహా జాతర కార్యక్రమాలు 8 జూన్ 2025న ఇర్ప వంశమునకు చెందిన వారు ఒక్క పొద్దున ఉంటారు. 9న ఇరప వంశమునకు చెందిన వారు గుడి వద్దకు చేరుకుంటారు ఎదుర్కోవడం జరుగుతుంది రాత్రి చిన్న పండగ ఉంటుంది. 10న ఇరప వంశమునకు చెందిన పూర్వ చరిత్ర ఉంటుంది, పెద్ద పండగ జరుగుతుంది. 11న మొక్కుబడులు చెల్లించుట జరుగుతుంది. గంగ స్నానం ఉంటుంది సాయంత్రం ఇలవేల్పుల ను వాన ప్రవేశం గుహకు పంపడం జరుగుతుంది. దీనితో జాతర కార్యక్రమాలు ముగుస్తాయి. కావున ఏర్ప వంశము నాకు చెందిన కుటుంబాలు వ్యక్తులు ఆయా ప్రాంతాలలోని కుటుంబీకులు ఈ జాతర మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి ఇర్ప వంశమునకు చెందిన ఇర్ప రమేష్, ఇర్ప మాధవరావు, భాస్కర్, అజిత్, కార్తీక్, ధోని, ఇర్ప వినోద, సాగర్, రాజేష్ పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ సభను విజయవంతం చేయండి

### మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలకడానికి కదలిరండి



**మంగపేట,మే27(నవభూమి):** భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈ నెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని కోరారు. అదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పుల్లూరి కరుణాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ సురేష్ మాదిగ, ఏం పెల్లి మల్లేష్ ఎంఎస్పి జిల్లా నాయకులు ,పెద్ద శ్రీను మార్పిఎస్ సీనియర్ నాయకులు, చిన్న శ్రీనివాస్ మాదిగ, సారయ్య మాదిగ, ఆది మాదిగ, కిరణ్ మాదిగ గోనె నాగేష్ మాదిగ ఆదివాసి సంఘాల తరఫున తాటి నాగరాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక మండల అధ్యక్షులు సింగ మహేందర్ రాజ్



**పాలకుర్తి నవభూమి మే 27 :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ఈనెల 25 ఆదివారం రోజున శుభం పంక్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను సాధించుట కొరకు చలో పాలకుర్తి ఉద్యమకారుల ఆవేదన సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను,తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక మండల అధ్యక్షులు సింగ మహేందర్ రాజ్ ప్రతి ఒక్క ఉద్యమకారుడికి పేరుపేరునా మండల తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక తరపున ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. ఈ సందర్భంగా సింగ మహేందర్ రాజ్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమకారులు ఇదే స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమకారుల హక్కులను సాధించుకునే దిశగా వెళ్లాలని, ఉద్యమకారులు అందరూ ఐక్యంగా ఉండాలని సింగ మహేందర్ రాజ్ కోరారు. ఈ సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్క వక్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూల ప్రభాకర్ గౌడ్,సింగరపు దీపక్, పొలాస సోమయ్య, లావుడ్య రవి,యతిపతి శ్రీకాంత్, ఎడవెల్లి దండయ్య, గజ్జి సంతోష్ కుమార్, గుగ్గిళ్ల ఎల్లన్న,రేపాల అశోక్, కొత్తకొండ వాసు, కడుదుల నిరంజన్ రెడ్డి,కొండోజు వేణు,ఎడవెల్లి కోమురమల్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జిలుగ,జనుం విత్తనాలు

### కాటారం మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ



**కాటారం,మే 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంట లోని ఆగ్రో రైతు సేవా కేంద్రం - 1, డిసిఎంఎస్ లలో 50 శాతం రాయితీతో జిలుగలు, జనుము,పచ్చ రొట్టె విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారిని పూర్ణిమ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ఎకరానికి 12 కేజీ ల చొప్పున 30 కేజీ ల బస్తాలు అందు బాటులో ఉన్నాయని,ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని తెలియజేసారు. పచ్చి రొట్ట,జీలుగా విత్తనాలు 50 శాతం సబ్సిడీ పోను ధర కేజీ కి 71 రూపాయి 25 పైసలని,జనుము కేజీ 62 రూపాయల 75 పైసలని తెలిపారు. ఈ సంవత్సర వర్షాకాలం సీజన్ 2025 కు గానూ 50 క్వింటాళ్ల జిలుగా విత్తనాలు,16 క్వింటాళ్ల జనుము విత్తనాలు అందుబాటులో పంపిణీ కి సిద్ధంగా ఉన్నాయని,ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసర మైన రైతులు పట్టాదారు పాసు పుస్తకం,ఆధార్ కార్డ్ ప్రతులతో కాటారం లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. వరి,పత్తి పంట వేసే రైతులు తప్పనిసరిగా తొలకరి వర్షానికే దుక్కి దున్ని 45 రోజుల తర్వాత పంట పూత దశలో కలియ దున్నడం వలన భూసారం పెరిగి పంట అధిక దిగుబడి వస్తుందని రైతులకు సూచనలు తెలియజేసారు.

## దేశభక్తి పెంపొందించేలా సుందరీకరణ

**కోదాడ మే27(నవభూమి ప్రతినిధి) :** సూర్యాపేట జిల్లాలోనే వంద అడుగుల జాతీయ జెండా కోదాడ పట్టణంలో ఏర్పాటు చేయడం ఈ ప్రాంత వాసుల అదృష్టమని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్ రావు, ఐవీఓ తెలంగాణ రిప్రజెంటేటివ్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వంద అడుగుల జాతీయ జెండా వద్ద సుందరీ కరణ పనులు పూర్తి కావడంతో, నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సుమారు నాలుగు లక్షల ఖర్చుతో జండా ఆవరణంలో సుందరీకరణ పనులు చేయించామని, ఈ కార్యక్రమం కోసం ఆర్థిక సాయం చేసిన దాతలకు ధన్యవాదాలు ఆయన అన్నారు. దేశభక్తి పెంపొందించేలా జాతీయ రంగులతో సుందరీకరణ పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పుర మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, డిస్ట్రిక్ట్ ఫైనాన్స్ ట్రెజరీ రమేష్ బాబు, డిస్టిక్ ట్రెజరర్ వెంకన్న, జనరల్ సెక్రెటరీ ఉపేందర్, సత్తిబాబు, వెంకన్న, గోపి, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు

# పదోన్నతులు బదిలీలు చేపట్టాలి

◆ రాష్ట్ర టిఎస్ టిడబ్ల్యూటియు సంఘం ◆ మంత్రి సీతక్కకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కు వినతి పత్రం అందజేసిన నాయకులు



**పాల్వంచ టౌన్ మే 27 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పదోన్నతులు బదిలీలు చేపట్టాలని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ భోజ్జు పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం (టి .ఎస్ టి. డబ్ల్యూ. టి. యు.) రాష్ట్ర కార్యవర్గం గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల సాధన కోసం రాష్ట్ర పంచాయతీ రాజ్ గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సీతక్క ని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. సుమారు 5300 మంది ఉపాధ్యాయులు ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖకు చెందిన గిరిజన ఆశ్రమ పాఠశాలలు ప్రాథమిక పాఠశాలల్లో దూర, పర్వత, అడవి ప్రాంతాలలో పనిచేస్తూ సుమారు 1,26,000 మంది గిరిజన విద్యార్థులకు విద్యను అందిస్తూ సేవలందిస్తున్నారు. ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్థిక భారం లేకుండాపరిష్కరించ దగిన సమస్య లేనని,గిరిజన విద్యను పర్యవేక్షించడానికి విద్యాధికారి పోస్టులు లేవని,ప్రస్తుత తొమ్మిది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గ్రేడ్-2 పోస్టులను నాలుగు జిల్లాల గిరిజన విద్యాధికారులు డీటీ యూ ఓ ఐదు డిప్యూటీ గిరిజన విద్యాధికారులు (డ్యూటీ .ఈఓ) గా నియమించాలని, ప్రస్తుతం 20 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను 20 గిరిజన మండల విద్యాధికారిగా నియామకం చేపట్టాలని కోరారు. ప్రస్తుత ఉపాధ్యాయులకు ఉన్నత పోస్టులలో పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వగిరిజన ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ లను సవరించాలన్నారు. పండితులు, పిఇటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లాగా అభివృద్ధి చేయాలి ప్రభుత్వ పాఠశాలల విధంగా భద్రాచలం గిరిజన బి ఇ డి కళాశాలకు అనుమతించిన పోస్టులు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయని,గిరిజనఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్, లెక్చరర్ గా పదోన్నతులు వచ్చేలా మార్గం కల్పించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖలోప్రీ-ఎగ్జామినేషన్ ట్రైనింగ్ సెంటర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రధానోపాధ్యాయుల గ్రేడ్-2 పోస్టులను ప్రిన్సిపల్గా, డి టి యి ఓ గా గుర్తించాలని తెలిపారు. గిరిజన ఉపాధ్యాయుల సమస్యలపై గత నలభై ఏళ్లుగా కృషిచేస్తున్న తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం టి. ఎస్. టి. డబ్ల్యు టి. యు. యూనియన్‌ను గుర్తింపు సంఘంగా గుర్తించాలని కోరారు. ప్రస్తుతం 15 పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులను గిరిజన క్రీడల అధికారులు గా అభివృద్ధి పరచాలన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక భారం కలిగే సమస్యలు, గత( 15 ) పదిహేను సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్సియల్ సి ఆర్ టి లను రెగ్యులరైజ్ చేయాలని, రెగ్యులరైజేషన్ అయ్యే వరకు కనీస జీత శ్రేణి ( ఎం టి ఎస్ ) వర్తింప చేయాలని,ఉన్నతీకరించిన గిరిజన సంక్షేమ శాఖా ఆశ్రమ పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయ పోస్టులను మంజూరు మంజూరు చేయాలని కోరారు. ఉట్నూర్ ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన బి ఇ డి కాలేజీ లో ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులను మంజూరు చేయాలని, భద్రాచలం గిరిజన డిఇడి కాలేజీ లో ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులను మంజూరు చేయాలని, భద్రాచలం గిరిజన బిఇడి కాలేజీలో రెండవ సంవత్సరం విభాగానికి లెక్చరర్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ బోయినపల్లిలో గిరిజన వాటర్ స్పోర్ట్స్ అకాదమి కి ప్రత్యేక భవనం నిర్మించి, వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బాలికలు బోయినపల్లి వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బాలురు బోయిన్నపల్లి హైదరాబాద్ ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఏడు గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్‌కి తగిన నిధులను కేటాయించి, మంచి క్రీడా శిక్షణను అందించాలన్నారు. ప్రస్తుత



22 అవుట్‌సోర్సింగ్ స్పోర్ట్స్ కోచ్ ల వేతనాలు ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్ ద్వారా 300, 302 హెచ్ ఆర్ హెడ్స్ ద్వారా చెల్లించాలన్నారు. అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలకు డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయాలని, అన్ని ఆశ్రమ పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబ్ లు, ప్రాథమిక పాఠశాలలకు ట్యాబ్‌లు, కంప్యూటర్లు సరఫరా చేయాలన్నారు. గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల. ప్రాథమిక పాఠశాలకు ఫర్నిచర్ టేబుల్స్, కుర్చీలు బెంచీలు, హాస్టల్ బోర్డర్లకు మంచాలు ఇవ్వాలన్నారు. గిరిజన ప్రాథమిక పాఠశాలలకు అవుట్‌సోర్సింగ్ శానిటరీ వర్కర్లను నియమించాలని, విద్యా శాఖలో ప్రభుత్వం లోకల్ బాడీ పాఠశాలలకు ఇప్పటికే నియమించారన్నారు. ప్రభుత్వం గిరిజన విద్యాభివృద్ధికి, ఈ అంశాలపై తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. ఈ విషయాలన్నీ రాష్ట్ర మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోట్ చేసుకొని అతి త్వరలో టి.ఎస్. టి.డబ్ల్యూ.టి.యు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశం ఏర్పాటు చేస్తానని గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ భోజ్జు పటేల్ కి టీ ఎస్ టి డబ్ల్యూ టి యు సంఘం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయసంఘం నాయకులు మంత్రివర్యులకు, ప్రభుత్వం ప్రధాన కార్యదర్శిని టీఎస్ టి డబ్ల్యూ టి యు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డి. వి రావు, జి.రాములు, గౌరవాధ్యక్షులు అశోక్ కుమార్, అసోసియేషన్ కార్యదర్శులు బయ్యన్న రాష్ట్ర కౌన్సిలర్లు మడావి లక్ష్మణ్, బి.వి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సి,బిసి,ఎస్టి,వెల్ఫేర్ హాస్టళ్ల మూసివేత

# విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వ నిర్లక్ష్యం

**దార్ల శివరాజ్. బిఎసపితెలంగాణ రాష్ట్ర కార్యదర్శి**

**మహబూబాబాద్ నవభూమి :** రాష్ట్రంలోని ఎస్సి,బిసి,ఎస్టి, వెల్ఫేర్ హాస్టళ్ల మూసివేత సమస్య ఒక సామాజిక అన్యాయంగా, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే కుట్రగా మారింది. మహబూబాబాద్ జిల్లా %దీస్రా% యూనిట్ ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వినతిపత్రం సమర్పించడం ఒక స్వాగతించదగిన చర్య. కానీ, ఈ సమస్య వెనుక ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అసమర్థత, సమాజంలోని బలహీన వర్గాలపై చూపిస్తున్న అస్పృశ్యతను చూస్తే, ఇది కేవలం ఒక హాస్టల్ మూసివేత సమస్య కాదుఇది ఒక తరం భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వైఖరి. ఈ వ్యాసం ఈ సమస్యను లోతుగా, ఘాటుగా విశ్లేషిస్తూ, ప్రభుత్వం, అధికారులు, సమాజం ఎలా విఫలమవుతున్నాయో చర్చిస్తుంది. వెల్ఫేర్ హాస్టళ్ల మూసివేత: పేద విద్యార్థులపై దాడిఎస్సి,బిసి, వెల్ఫేర్ హాస్టళ్లు గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు ఒక వరం. ఈ హాస్టళ్లు వారికి కేవలం వసతి, ఆహారం మాత్రమే కాదువిద్య, ఆత్మగౌరవం, భవిష్యత్తును అందిస్తాయి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆనంద నిలయం, బాలికల (బి) హాస్టల్, కొత్తగూడ హాస్టళ్లను మూసివేయడం అంటే, విద్యార్థుల జీవితాలను చీకట్లోకి నెట్టివేయడమే. “సంఖ్య లేదు” అనే సాకుతో ఈ హాస్టళ్లను మూసివేసి, ఆ భవనాలను వేరే శాఖలకు కేటాయించడం ప్రభుత్వం చేస్తున్న అతి పెద్ద అన్యాయం. ఈ నిర్ణయం వెనుక ఉన్న నీచమైన ఆలోచన ఏమిటి? పేద విద్యార్థుల విద్య అనేది ప్రభుత్వానికి భారంగా మారిందా? ఎస్సి,బిసి, వర్గాల సంక్షేమం అనేది కేవలం కాగితాలపై, ఎన్నికల ప్రసంగాల్లో మాత్రమే ఉండాలా? ఈ హాస్టళ్ల మూసివేత వల్ల విద్యార్థులు పౌష్టిక ఆహారం లేక అనారోగ్యానికి గురవుతున్నారు, చదువు మానేసి నిరక్షరాస్యులుగా మారుతున్నారు. ఇది కేవలం విద్యా సమస్య కాదుఇది సామాజిక అసమానతలను మరింత పెంచే కుట్ర. ప్రభుత్వం ఈ నిర్ణయంతో బలహీన వర్గాలను మరింత బలహీనపరిచే పనిలో ఉంది. అధికారుల నిర్లక్ష్యం: పల్లె బాట పట్టని అవగాహన ఎస్సి,బిసి, రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ చెప్పినట్లు, %బాజ, దీజ% అధికారులు పల్లె బాట పట్టి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. కానీ, ఈ అధికారులు ఎక్కడున్నారు? వారి కార్యాలయాల్లో కూర్చుని, ఫైళ్లను తిప్పుతూ, గణాంకాలతో ఆడుకుంటున్నారా? గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బాధలు, వారి తల్లిదండ్రుల ఆవేదన వీరికి ఎందుకు కనిపించడం లేదు? “సంఖ్య లేదు” అని సాకు చెప్పడం సులభం, కానీ సంఖ్యను పెంచడానికి వారు ఏం చేశారు? అవగాహన కల్పించడం, విద్యార్థులను హాస్టళ్లలో చేర్పించడం వారి బాధ్యత కాదా? అధికారులు ఈ నిర్లక్ష్య వైఖరిని విడిచిపెట్టకపోతే, గ్రామీణ విద్యార్థుల జీవితాలు మరింత దిగజారుతాయి. విద్య అనేది ఒక హక్కు, దాన్ని అందించడంలో విఫలమవుతున్న అధికారులు తమ విధులను నిర్వర్తించడంలో విఫలమవుతున్నారని స్పష్టం. ఇది కేవలం అసమర్థత కాదుఇది బలహీన వర్గాలపై చూపిస్తున్న నిర్లక్ష్యం, అస్పృశ్యత. ప్రభుత్వ వైఫల్యం: కార్పొరేట్ స్థాయి మెనూ ఒక కలలాంటిదేనా? దార్ల శివరాజ్ ప్రతిపాదించినట్లు, హాస్టళ్లలో కార్పొరేట్ స్థాయి మెనూ, వాతావరణం అందించడం ద్వారా విద్యార్థులను ఆకర్షించవచ్చు. కానీ, ఈ ప్రతిపాదనను చూస్తే, ప్రభుత్వం దీన్ని అమలు చేసే దిశగా ఏమైనా చేస్తుందా? ఒక్కో హాస్టల్‌కు ఒక్కో వార్డెన్, సిబ్బంది ఏర్పాటు, నిధుల విడుదలఇవన్నీ కేవలం మాటల్లోనే ఉన్నాయి. ప్రభుత్వం ఈ హాస్టళ్లను మూసివేసి, ఆ భవనాలను వేరే శాఖలకు కేటాయించడం చూస్తే, వారి ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తుందిపేద విద్యార్థుల విద్య, సంక్షేమం వారికి పట్టదు. కార్పొరేట్ స్థాయి మెనూ, వాతావరణం అనేది ఒక కలలాంటిదే. ప్రభుత్వం కనీస సౌకర్యాలుసరైన ఆహారం, శుభ్రమైన వసతి, నాణ్యమైన విద్యఅందించలేనప్పుడు, కార్పొరేట్ స్థాయి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఇది ప్రభుత్వం యొక్క వైఫల్యంపేద వర్గాల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేకపోవడం, వారి భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడం. బిఎసపి డిమాండ్: ఒక న్యాయమైన పోరాటం బిఎసపి ఈ సమస్యను లేవనెత్తడం, ఆందోళన హెచ్చరిక జారీ చేయడం అభినందనీయం. %బాజ, దీజ% విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి పోరాటాలు అవసరం. హాస్టళ్లను పునఃప్రారంభించడం, విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించడం, అధికారులను బాధ్యతాయుతంగా పనిచేయించడంఇవన్నీ %దీస్రా% డిమాండ్‌లో భాగం. ఈ డిమాండ్ కేవలం ఒక రాజకీయ ఎజెండా కాదుఇది సామాజిక న్యాయం కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం చేస్తున్న న్యాయమైన పోరాటం. కానీ, ఈ డిమాండ్‌లను ప్రభుత్వం పట్టించుకుంటుందా? గత అనుభవాలను చూస్తే, ప్రభుత్వం ఈ హెచ్చరికలను సీరియస్‌గా తీసుకునే అవకాశం తక్కువ. అందుకే, %దీస్రా% ఈ ఆందోళనను మరింత తీవ్రతరం చేయాలి ప్రజలను చైతన్యం చేయాలి, విద్యార్థుల గొంతును వినిపించాలి,




ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలి. పరిష్కారాలు: ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తు చీకటే ఈ సమస్యను పరిష్కరించడానికి కొన్ని సూచనలు: 1.హాస్టళ్ల పునఃప్రారంభంలిలి: మూసివేసిన హాస్టళ్లను వెంటనే పునఃప్రారంభించాలి. ఆ భవనాలను వేరే శాఖలకు కేటాయించడం ఆపాలి. 2.అవగాహన కార్యక్రమాలు: అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులను హాస్టళ్లలో చేర్పించాలి. 3.సౌకర్యాల కల్పనలిలి: పౌష్టిక ఆహారం, శుభ్రమైన వసతి, నాణ్యమైన విద్యా వాతావరణం అందించడం ద్వారా హాస్టళ్లను ఆకర్షణీయంగా మార్చాలి. 4.సిబ్బంది నియామకంలిలి: ఒక్కో హాస్టల్‌కు వార్డెన్, సిబ్బందిని నియమించి, నిధులను సకాలంలో విడుదల చేయాలి. 5.ప్రజా ఒత్తిడిలిలి: %దీస్రా%, ఇతర సంస్థలు, ప్రజలు కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. ఆందోళనలు, నిరసనల ద్వారా ప్రభుత్వాన్ని బాధ్యతాయుతంగా పనిచేయించాలి. ముగింపు: విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడాలి %బాజ, దీజ% వెల్ఫేర్ హాస్టళ్ల మూసివేత సమస్య కేవలం ఒక భవనం మూసివేయడం కాదుఇది ఒక తరం భవిష్యత్తును నాశనం చేసే చర్య. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థులు విద్య, ఆరోగ్యం, ఆత్మగౌరవం కోల్పోతున్నారు. %దీస్రా% ఈ సమస్యను లేవనెత్తడం స్వాగతించదగిన చర్య, కానీ ఇది ప్రారంభం మాత్రమే. ప్రజలు, సమాజం, రాజకీయ నాయకులు కలిసి ఈ అన్యాయాన్ని ఎదిరించాలి. విద్యార్థుల భవిష్యత్తు కోసం, సామాజిక న్యాయం కోసం, ఈ పోరాటం కొనసాగాలి. ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే, రేపటి తరం చీకటిలోనే మిగిలిపోతుందిఇది మనందరి బాధ్యత! ప్రియమైన బహుజన రక్త బంధువుల్లారా, ఈ అన్యాయాన్ని గుర్తించండి, ఈ పోరాటంలో భాగం కండి, విద్యార్థుల గొంతును వినిపించండి. విద్య ఒక హక్కుదాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం!

### భూమి సమస్యలు, తగాదాలు ఉంటే

# సామరస్యంగా చట్టపరిధిలో పరిష్కరించుకోవాలి

◆ చట్టాన్ని ఉల్లంఘిస్తూ భౌతిక దాడులకు పాల్పడితే జైలు పాలవుతారు ◆ రైతులు జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలి
◆ కె.నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా


**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** వర్షాకాలం సమీపిస్తున్నది, రైతులు వ్యవసాయ పనులు మొదలు పెడుతున్నారు, ఈ క్రమంలో వ్యవసాయ భూమి హద్దులు, దారి, విస్తీర్ణం, నీటివనరులు లాంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతారు, చాలా సందర్భాల్లో ఇవి తీవ్ర సమస్యలు అవుతున్నాయి, చాలా ఫిర్యాదులు నమోదౌతున్నాయి. ఈ క్రమంలో రైతులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని పరస్పరం భౌతిక దాడులకు పూనుకోవద్దు అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు రైతులు సామరస్య ధోరణితో ముందుకెళ్లాలని అన్నారు. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకోవడానికి పెద్ద మనుషుల సమక్షంలో సున్నితంగా సమస్యలను పరిశీలించుకోవాలి, లేదా చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలి అన్నారు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు అధికారులను ఆశ్రయించాలి, సర్వేల ద్వారా ముందుకు వెళ్ళాలి, రికార్డ్స్ ను పరిశీలించాలి, సివిల్ కోర్టులను ఆశ్రయించాలని అన్నారు. తీవ్రమైన సమస్యల్లో ఉన్న భూముల పైకి కోర్టు ఉత్తర్వులు లేకుండా ఎవరు కూడా వెళ్ళవద్దు, భూమిపై సేద్యంలో ఉన్న ఇతరులను ఇబ్బందులు పెట్టవద్దు అన్నారు. పంటలు నష్టం చేయడం, హద్దులు చెరపడం లాంటి క్రిమినల్ చర్యలకు పునుకోవద్దు అని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఒకరికొకరు భౌతిక దాడులకు దిగడం వివాదాలు పెట్టుకోవడం వల్ల



శాంతిభద్రతల సమస్యలు వస్తాయని తెలిపారు. సివిల్ కోర్టు ఉత్తర్వులైనటువంటి అడ్వకేట్ కమీషన్, బేల్ లిఫ్ మరియు కోర్టు ద్వారా పోలీస్ ప్రొటక్షన్ లాంటివి పొందాలని అన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## యూట్యూబర్ చిలుక ప్రవీణ్‌పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### కాటారం మండల కోఆప్షన్ మెంబర్ జావేద్ ఖాన్ డిమాండ్



**కాటారం,మే 27 నవభూమి ప్రతినిధి:** యుట్యూబర్ చిలుక ప్రవీణ్ పై తక్షణమే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మండల కో ఆప్షన్ మెంబర్ జావిద్ ఖాన్ డిమాండ్ చేశాడు. ఈ సంధర్భంగా మంగళ వారం రోజున ఆయన మాట్లాడుతూ ఇస్లాం మతాన్ని కించపరిచేలా దేశంలోని ముస్లింల మనోభావాలు దెబ్బ తీసేలా యూ న్యూస్, యూ ట్యూబ్ ఛానల్ కథనాలు ప్రసారం చేసాడని,దైవ ప్రవక్త మహమ్మద్ సలల్లాహు అలైహీవ సాల్లామ్ అబద్దపు కథ ప్రచురించాడని అన్నారు. ఈ భారత దేశంలో హిందూ ముస్లిం సిక్కు ఇసాయి గంగా జమానా తైజిబ్ కలిసి ఉన్న దేశంలో ఇలాంటి నీచుల అనుచిత వ్యాఖ్యలు వల్ల గొడవలకు దారి తీసే ప్రమాదాలు ఉన్నాయన్నాడు. కాబట్టి తక్షణమే యూట్యూబర్ చిలుక ప్రవీణ్ పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ముస్లింల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

నవభూమి
www.navabhoomi.in
9 | హైదరాబాద్ బుధవారం 28,మే, 2025

# సదాచార్ సింధూర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద అంధ వధువుకు పుస్తె, మట్టెలు అందజేత



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**ఈరోజు సూర్యాపేట విద్యానగర్ లో "సదాచార్ ట్రస్ట్ " కార్యాలయం లో నిరుపేద వధువు కు పుస్తె, మట్టెలు అందజేసినట్లు ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త తెలిపారు.ఈ సందర్భంగా కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త మాట్లాడుతూ నిరుపేద అంధురాలైన వధువు రేకల వజ్రమ్మ వివాహం నిమిత్తం వధువు బంధువు మాడిశెట్టి సంధ్యారాణి కి సూర్యాపేట హెల్పింగ్ హ్యాండ్స్ వారి సహకారం తో పుస్తె, మట్టెలు, నూతన వస్త్రములను అందచేసినట్లు తెలిపారు.,ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త విజయలక్ష్మి దంపతులు వధువుకు నూతన వస్త్రములను అందచేశారు. శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ వారి ఆశీర్వాదం తో, జి. సాయి ఈశ్వర్ హైదరాబాద్ అధ్యక్షులు గా ట్రస్ట్ ను ఏర్పాటు చేసి మన భావి తరాలకు సనాతన ధర్మాన్ని తెలియచేయుటతో పాటు దాతల సహకారం తో ఇప్పటి వరకు 96 మంది నిరుపేద వధువులకు పుస్తె, మట్టెలు, నూతన వస్త్రములను అందచేసినట్లు తెలిపారు. సూర్యాపేట పట్టణం లోనే 70 మంది నిరుపేద వధువులకు పుస్తె, మట్టెలు అందచేసినట్లు తెలిపారు.ఇప్పటి వరకు నిరుపేద వధువులకు ఇచ్చిన సందర్భం లో ఈరోజు ఒక చూపులేని నిరుపేద వధువుకు పుస్తె, మట్టెలు అందించిన హెల్పింగ్ హ్యాండ్స్ వారికీ ధన్యవాదములు తెలిపారు.నిరుపేద వధువులకు పసుపు, కుంకుమ, పుస్తె మట్టెలు అందించే కార్యక్రమానికి లిసదాచార్ సింధూర్లి అని నామకరణం చేసి నట్లు తెలిపారు. ఎవరైనా దాతలు పుస్తె, మట్టెలు అందించాలనుకుంటే వారే స్వయంగా పుస్తె,మట్టెలను తయారు చేపించి వధువులకు వారి చేతులమీదుగా అందచేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు మిర్యాల శివ కుమార్, కవిత, ఈగా విజయలక్ష్మి, మొగులూరి పద్మ,దాతలు ఈగా అనూష సతీష్, యామా ప్రమోద్, యామా దీప్తి,యామా రోహిణి నవీన్, చల్లా అనిత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..


## మీ సేవకు సలాం సార్!

### ఒకవైపు అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తూ రైతుల ధాన్యాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న ప్రేమ్ కుమార్




**మహబూబాబాద్ నవభూమి:-** మహబూబాద్ జిల్లా నూతనంగా వచ్చిన డిసిఎస్ఓ ప్రేమ్ కుమార్ ఈ మధ్య కాలంలోనే జిల్లాకు వచ్చారు ఆయన వచ్చి రావడంతోనే అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టించేలా అక్రమ వ్యాపారలను కట్టుదిట్టంగా అరికట్టేందుకు చర్యలు తీసుకున్నారు ఈ మధ్యకాలంలోనే ఐకెపి సెంటర్లు ధాన్యం సేకరణ సెంటర్లో ఎస్సీ కాస్తూ పగలు రాత్రి తేడా లేకుండా రైతులకు సేవలు అందిస్తున్నారు రైతుల ధాన్యాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ సెంటర్లలో ఇన్చార్జిలకు మరియు రైస్ మిల్లర్లకు సూచనలు ఇస్తూ వారికి రైతులకు ధైర్యము నింపుతూ ప్రభుత్వం చేపట్టిన సన్న వడ్ల సేకరణ మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం సెంటర్లలో రాత్రి బస్తాల మీద పట్టాలు పరుస్తూ పలువురు ఆఫీసర్లకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు . ధాన్యం సెంటర్ నుంచి మిల్లుకు చేరేవేసే సమయంలో లారీలు సాకాలంలో ఏర్పాటు చేస్తూ సాఫీగా రవాణా జరిగేలాగా చూస్తున్నారు రైతులకు గాని మిల్లర్లకు కానీ ఎటువంటి ఇబ్బంది కాకుండా తగు జాగ్రత్తలు చేస్తూ ఎన్నడు చేయని విధంగా ఈసారి మంచి తరుణంలో అన్ని సకాలంలో ఏర్పాటు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. దేవుడే ప్రేమ్ కుమార్ లాగా వచ్చాడని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తౌడు గొట్టం మీద పడి రైస్ మిల్లులో యువకుడు మృతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 27 :**తౌడు గొట్టం మీద పడి యువకుడు మృతి చెందిన సంఘటన పిల్లాయిపల్లి గ్రామంలోని ఇంద్రకీలాద్రి రైస్ మిల్లులో సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇంద్రకీలాద్రి రైస్ మిల్లులో బీహార్ కు చెందిన కుమోద్ కుమార్19 లేబర్ గా పని చేస్తూ ఉన్నాడు. కాగా సోమవారం సాయంత్రం నాలుగున్నర గంటలకు తౌడు గొట్టం వద్ద పనిచేస్తుండగా గొట్టం ఒక్కసారి జాయిన్ అయిందని ఇనుపరాడుతూ గొట్టాన్ని కొట్టడంతో దాని పైనున్న రేకులు కుమార్ మీద పడడంతో తలకు, గదవ కు తీవ్ర గాయాలు కావడంతో ఇది గమనించిన కార్మికుల వెంటనే అతన్ని హుటాహుటిన వైద్య చికిత్స కోసం హైదరాబాద్తోతరలించారు. కాగా అప్పటికే కుమోద్ కుమార్ మరణించినట్టు డాక్టర్లు తెలిపారు. మృతుడు వరసకు అన్న రాజ్ కుమార్ యాదవ్ ఫిర్యాదు మేరకు ఎస్సై భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విజయవంతంగా ముగిసిన సరస్వతి పుష్కరాలు

### పలువురిని అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి,మే 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో మే నెల 15 నుండి 26 వ తేదీ వరకు జరిగిన సరస్వతి నదీ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించినందుకు భాగస్వాములైన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి,పాత్రికేయులకు,భక్తులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణలో నిబద్ధత,సమగ్ర ప్రణాళిక,అవిశ్రాంత కృషి వల్ల లక్షలాది మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి వారందరి మన్ననలు పొందారని అన్నారు.ఇంతటి ప్రతిష్టాత్మక కార్య క్రమాన్ని నిర్వహించడం ద్వారా మన జిల్లా పరిపాలనా సామర్థ్యాన్ని,ఐక్యతను నిరూపించు కున్నామని తెలిపారు.పుష్కరాల సమాచారాన్ని ప్రజలకు చేర వేసిన పాత్రికేయులను అభినందించారు.లక్షలాది మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించు కున్నారని తెలిపారు.ఇంతటి సమిష్టి బాధ్యతతో నిర్వహించిన ఈ పుష్కరాలు మన భవిష్యత్తు కార్యాచరణకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తితో సేవా దృక్పదాన్ని కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అందరూ సమిష్టితో,సమన్వయం తో కలిసి పనిచేయాలని ఆయన అధికారులను సూచించారు.

## ఉపాధి కల్పన కేంద్రం ఆధ్వర్యంలో 30ననిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పనా ఇన్చార్జి అధికారిణి సాహితీ



**జనగామ నవభూమి ప్రతినిది మే 27,** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పనా కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 30న శుక్రవార%శీ% జాబ్ మేళా అపోలో ఫార్మసీ, హైదరాబాద్ లోటస్ ప్రయివేట్ కంపెనీలో నియామకాల కొరకు ఇంటర్వ్యూలు జరగుతాయని జిల్లా ఇన్చార్జి అధికారిణి పి.సాహితి తెలిపారు.అర్హత ఆసక్తి గలజనగామజిల్లా, ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడాటా రెజ్యూమ్లతో పాటు విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ఈనెల30న ఉదయం 10.30 గం.లకు జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా జిల్లాఉపాధి కల్పనా ఇన్చార్జి అధికారిణి కోరారు.మరిన్ని పూర్తీ వివరాల కొరకు జె.గీత, సీనియర్ అసిస్టెంట్, ఫోన్ నంబర్ 7995430401లో సంప్రదించ గలరని స్థలం: సమావేశపు గది ఎస్-8, జిల్లా సమీకృత కార్యాలయ భవనసముదాయ%శీ% జనగామ అని తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**కొత్తగూడెం మే 27 నవభూమి ప్రతినిధి:** వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి లో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు,తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వానకాలంలో మలేరియా, ఫైలేరియా,మెదడు వాపు,డెంగీ, చికెన్ గున్యా,టైఫాయిడ్, డయేరియా,అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు.పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు.వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని,నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత దృశ్య సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి డ్రైన్ ను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు,కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఫీవర్ సర్వే,చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు.అన్ని ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ కిట్లు,మందులు అందుబాటులో ఉంచాలి అని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని పాఠశాలలో విద్యార్థులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి,నిర్వహించిన పరీక్షల వివరాలు రిజిస్టర్ లో నమోదు చెయ్యాలి. అశ్వస్తకు గురి అయిన విద్యార్థులకు తగిన వైద్యం అందించాలి. వసతి గృహాలలో కిచెన్ షెడ్ లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు. ఎక్కడైతే నీరు నిల్వలు ఉంటాయో అక్కడ ఇంకుడు గుంతలు నిర్మాణాలు, అజోళ్ల పెంపకం చేపట్టాలి. ఈ కార్యక్రమంలో టీడీ ట్రైబల్ వెలఫైర్ మణెమ్మ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డీసీ హెచ్ ఓ రవిబాబు, జిల్లా విద్య శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మిషన్ భగీదరా ఈఈ లు తిరుమలేష్, నళిని, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి జయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

### 2 రోజుల్లో రాజీవ్ యువ వికాసం

# దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

### కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం మే 27 నవభూమి ప్రతినిధి:** రెండు రోజుల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. వి పాటిల్ ఆదేశించారు. మంగళవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, ఇంకుడు గుంతల నిర్మాణం, బయోచార్ ఎరువుల తయారీ పై రైతులకు అవగాహన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో 50,000 నుండి నాలుగు లక్షల రుణ సహాయం వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలు స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలతో అర్హుల జాబితా రూపొందించాలన్నారు. రానున్న రెండు రోజుల్లో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి త్వరితగతిన అర్హుల జాబితా రూపొందించాలన్నారు. ఇంకా ఎక్కడైతే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన మిగిలి ఉన్నాయో వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జల్ సంచాయ్ జన్ భాగీ దారి కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టామన్నారు. అదేవిధంగా ఇంకా ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రానున్న వర్షాకాలంలో ఒక్క చుక్క వర్షపు నీరు కూడా వృధాగా పోకుండా ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టాలన్నారు.దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి లేకుండా ఉంటుందని అవగాహన కల్పించాలన్నారు.నిర్మించిన ప్రతి ఇంకుడు గుంత చుట్టూ జూన్ నెలలో ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతలు చెట్టు గానుగ, మందారం వంటి మొక్కలను విస్తృతంగా నాటాలని అధికారులను ఆదేశించారు. అధికారులు రైతులకు బయోచార్ తయారీ, ఉపయోగాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. బయో చార్ తయారీ కోసం గుంత త్రవ్వి దానిలో చెక్క,ఆకులు వంటివి కాల్చడం ద్వారా మంచి నాణ్యమైన బొగ్గు భవిస్తుందని వాటిని ఆవు మూత్రం,పేడలో రెండు నెలలపాటు ఉంచితే మంచి ఎరువు తయారవుతుందని దీని ద్వారా భూమి సారవంతం అవ్వడమే కాకుండా ఎటువంటి రసాయనిక పదార్థాలు లేకుండా అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. మండల,పంచాయతీ అధికారులు తమ పరిధిలోని ఓపెన్ ప్లాట్లలో ఉన్న చెట్లు తొలగించి జామాయిల్ మొక్కలు నాటాలి అన్నారు. దీని ద్వారా, మరుగు, పారిశుద్ధ్య కార్మికుల శ్రమ తగ్గుతుందన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ఉన్న పడిపోయిన చెట్లను ఉపయోగించి బయోచార్ పద్ధతి ద్వారా ఎరువులు తయారు చేస్తే రైతులు వారి వద్దకే వచ్చి నిర్ణీత రుసుం చెల్లించి ఎరువు ను కొనుగోలు చేస్తారని దీని ద్వారా అందరికీ ఉపయోగం చేకూరుతుందన్నారు.

# ఎల్ఆర్ఎస్‌కి దారి ఏది..!



**భూపాలపల్లి-నవభూమి :**తెలంగాణ ప్రభుత్వం స్థలాల క్రమబద్ధీకరణ కోసం ప్రజల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల చెల్లింపు ప్రక్రియ అస్తవ్యస్తంగా అగమ్యగోచరంగా తయారయి ప్రజల భయాందోళనకు గందరగోళానికి కారణభూతమవుతోంది. ఉద్యోగులు, వ్యాపారులు, వివిధరంగాల ప్రజలు రూపాయి రూపాయి పొదుపు చేసుకొని గత ముప్పైనలభై ఏళ్ల క్రితం లీగల్ గా అన్ని సరిచూసుకొని కొనుక్కున్నప్పటికి తాజాగా ఈ ఎల్ ఆర్ స్ పోర్టల్ రన్ చేస్తున్న సిబ్బంది వేలాది అప్లికేషన్లను ఎఫ్టీఎల్/ప్రొహిబిషన్ పేరుతో పెండింగులో చూపించి లబ్ధిదారులు 25% శాతం రిబెటు కోల్పోవడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి సైతం గండి పడుతోంది. ప్రభుత్వ స్థలాలను సంరక్షించాలంటే రైతులకు, స్థల యజమానులకు ప్రయివేటు వ్యక్తులకు మాత్రమే బాధ్యత ఉంటుందా...! ప్రభుత్వ స్థలాల రక్షణ కోసం వారు మాత్రమే మున్సిపల్, రెవిన్యూ, ఇరిగేషన్ కార్యాలయల చుట్టూ తిరిగి విసిగి వేసారెలా మరియు ప్రజలే రక్షణ కల్పించాలన్నట్టుగా ఈ పోర్టల్ నిబంధనలు ఉన్నాయి తప్ప రికార్డులను అనుసరించి అధికారులు ప్రభుత్వ స్థలాలు రక్షించుకొనే అవసరం లేనట్టుగా పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో ఒక ఖమ్మంను నమూనాగా తీసుకొంటే జిల్లా వ్యాప్తంగా లక్ష అప్లికేషన్లు రాగా ఖమ్మం కార్పొరేషన్ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో సుమారు 40.వేల అప్లికేషన్లు రాగా అందులో దాదాపు నాలుగోవంతుకు పైగా 11.వేల అప్లికేషన్లు ముందుగానే నిషేధిత జాబితాలో చూపి ఫీజ్ సమాచారం ఇవ్వలేదు.మిగిలిన అప్లికేషన్లకు కూడా వేలాదిమందివి పీజు రాకముందు కొన్ని పీజు చెల్లించిన తదుపరి కొన్ని ప్రొహిబిషన్ లో చూపారు.ఇన్ని అభ్యంతరాలు ఇబ్బందుల మధ్య స్థల యజమానులు కార్యాలయాలకు చుట్టూ తిరిగినా ఆశించిన స్పందన కరువవడంతో రిబెట్ కోల్పోవడమే కాక ప్రభుత్వ ఆదాయానికి సైతం గండి పడుతోంది. ప్రొహిబిషన్ పేరుతో ప్రజల్ని ఎంత గందరగోళంకి ఇబ్బందులకి గురి చేస్తున్నారో ఒక చిన్న ఉదాహరణ ఖమ్మం నగరం వెలుగుమట్ల రెవిన్యూ లోని 142. సర్వే నంబరులో 22.ఎకరాలు ఉండగా అందులో కేవలం 21.కుంటలు మాత్రమే కెనాల్ కొరకు ప్రభుత్వం సేకరణ జరిపింది. కానీ మిగిలిన 21.19 ఎకరాల్లో ఉన్న సుమారు 250 స్థలాలను నిషేధిత (ప్రొహిబిషన్) జాబితాలోనే చూపారు.ముందు రోడ్ ఉండి మిగిలిన మూడు వైపులా ఇండ్లకు మున్సిపల్ అధికారులు పర్మిషన్లు ఇచ్చిన దగ్గర కూడా కొన్ని వేల అప్లికేషన్లునిషేధిత జాబితాలోకి చూపారు కొన్ని చోట్ల ఇంకొన్ని విచిత్రాలు జరిగాయి. ఒకే సర్వే నంబర్ లో కొన్ని స్థలాలు ప్రొహిబిషన్ లో పడగా పక్కపక్కనే మరికొన్ని పీజ్ జాబితాలోకి వచ్చాయి. అనేక అప్లికేషన్లు మున్సిపల్, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి అన్ని ఎన్వోసీ లు తెచ్చుకున్నాక పోర్టల్ సాంకేతిక ఇబ్బందులంటూ మరల మొదటికి వస్తుంది. ఇన్ని వేలమంది యజమానుల స్తలాలు ప్రత్యక్షంగా పరిశీలించి పీజులు వేసేందుకు మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలలో సరిపడ సిబ్బంది లేరు.వేలాదిమంది స్థల యజమానులు క్రమబద్ధీకరణకు పీజులు చెల్లించాలని ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికే మూడుసార్లు 25% రిబెట్ కు అవకాశం కల్పించినప్పటికి మున్సిపల్ రెవిన్యూ ఇరిగేషన్ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసుగెత్తి పీజులు కట్టడానికి దారి,దరి దొరకక ప్రజలు హడలెత్తి పోయి చెల్లింపు జోలికి వెళ్లడం మానేస్తున్న పరిస్థితి. పోర్టల్ నిర్వాహకులు నిషేధిత జాబితా ప్రకటించక ముందే రెవిన్యూ, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్ శాఖల నుంచి ప్రభుత్వ స్థలాల రికార్డులను సేకరించి క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలు ఇస్తే ఇన్ని వేలమంది ఈనాడు ఇబ్బందుల పాలు కావాల్సిన అవసరం ఉండేది కాదు. అలా చేయకుండా ప్రభుత్వ స్థలాలు రక్షించాల్సిన పూర్తి బాధ్యత ఎన్వోసీ ల పేరుతో ప్రయివేటు స్థల యజమానులకు అప్పగించి అధికారులు మాత్రం మాకేం సంబంధం లేదన్నట్టు కళ్ళు అప్పగించి చూస్తున్నారు.ఇలా కాకుండా ప్రజల ఇబ్బందులు తప్పించి ప్రభుత్వ ఆదాయం రావాలంటే ఇంత లోపభూయిష్టంగా పోర్టల్ నిర్వహిస్తున్న నిర్వాహకులు వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకొని అన్ని సక్రమంగా ఉండి కూడా నిషేధిత జాబితాలోకి వెళ్లిన వేల అప్లికేషన్లకు వెంటనే పీజులు మదింపు చేసి రిబెట్ సౌకర్యం పొందేలా చేయగలగాలి. అలా చేస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే పాట్లు తప్పుతాయి.

## అకాల వర్షాలతో అన్నదాతల ఆందోళన



**కాటారం,మే 27 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలో వారం రోజులుగా ప్రతి రోజూ ఏదో ఒక సమయంలో కురుస్తున్న అకాల వర్షాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆర బోసిన ధాన్యం తడిసి పోయింది.కళ్ళాలలో ఆరబోసిన వరి ధాన్యం భూమి పాలు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలలు గడిచినా కాంటాలు పెట్టడం లేదని,వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరి ధాన్యం నేల పాలు అయిందని రైతన్నలు కన్నీరు మున్నీరు అవుతున్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి కుప్పల పై కనీసం కవర్ వేసుకునే అవకాశం లేకుండా,ఈదురు గాలులు వ్యాపించడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రానికి రుతుపవనాలు వచ్చాయని వాతావరణ శాఖ చెప్తుందని,భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్తున్నప్పటికి,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు కుప్పలుగా ఉన్నాయని,తొందరగా కాంటాలు పెట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని రైతులు కోరుతున్నారు.కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ధాన్యం ఆరిన కూడా కాంటాలు పెట్టడం లేదని,చుట్టాలకు,స్నేహితులకు కాంటాలు పెడుతున్నారని,డబ్బులు ఇచ్చిన వారివి మాత్రమే కాంటాలు పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అందరి రైతుల ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## మిర్యాలగూడకు చేరుకున్న ప్రచార జాత

### ప్రభుత్వ బడులు నిలబడాలి చదువుల్లో అంతరాలు పోవాలి




**మిర్యాలగూడ మే 27:-** ప్రభుత్వ బడులు నిలబడాలి చదువుల్లో అంతరాలు పోవాలని, ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభించాలని తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత మంగళవారం మిర్యాలగూడకు చేరుకుంది. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సభలో మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో అంతరాలు లేని విద్య రావాలని, ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తరగతికి ఒక గది ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బడిఈడు పిల్లల సంఖ్య ఆధారంగా గ్రామీణ ప్రాంతంలో పాఠశాలలన్నీ పున వ్యవస్థీకరణ చేయాలన్నారు. ఇతర ఆవాసాల నుండి బడికి రావాల్సిన విద్యార్థుల కొరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు పది శాతం కేటాయించాలని, రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటుకు కేంద్రం 5వేల కోట్లు ప్రత్యేక గ్రాంట్లు ఇవ్వాలన్నారు. క్రమంగా అంతరాలు లేని బడులను అభివృద్ధి చేసి ఉన్నోళ్లైనా, లేనోళ్ళ పిల్లలైనా ఒకే బడిలో ఒకే తరగతి గదిలో చదువుకునే పరిస్థితులు కల్పించారు. పౌర సమాజం మేల్కొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకు సహకరించాలని కోరారు. జాతకు ఆయా ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. కార్యక్రమంలో టీపీఎస్సీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసచారి జిల్లా కార్యదర్శులు ఎం శ్రీనివాస్రెడ్డి, ఎ.చిన్న వెంకన్న, జి.వేదశ్రీ, టాప్రా నాయకులు పి.రమణారెడ్డి, పి.సత్యనారాయణరావు, ఎల్.మాధవరెడ్డి, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బీసం రామయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు సైదానాయక్ పాల్గొన్నారు.

## వ్యవసాయానికి విద్యుత్ సామాగ్రి వెంటనే పంపిణీ చేయాలి



**మిర్యాలగూడ నవభూమి, మే 27:-** వ్యవసాయానికి అవసరమైన మోటర్లు, ట్రాన్స్ ఫార్మర్లు మంజూరైనప్పటికీ విద్యుత్ సామాగ్రి అందించకపోవడంతో రైతుల ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సీజన్లో వ్యవసాయానికి మోటర్లు, ట్రాన్స్ ఫార్మర్లు అవసరం ఉందని రైతులు డీడీలు సిద్ధం చేసుకుని ఎదురుచూస్తున్నారని గత యాసంగి సీజన్ పూర్తయి ప్రస్తుతం వానకాలం సీజన్ మొదలైందని ఆయన ఇప్పటివరకు ట్రాన్స్ ఫార్మర్లు, మోటర్లు బిగించలేదని ఆరోపించారు. ముఖ్యంగా నల్గొండ స్టోర్లో విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. డీడీలు సిద్ధం చేసిమంజూరై వర్క్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ విద్యుత్ సామాగ్రి లేక విద్యుత్ పనులు ప్రారంభం కావడం లేదని ఇదేమిటిని అధికారుల ప్రశ్నిస్తే కాంట్రాక్టర్లకు అడగాలని సూచిస్తున్నారని, కాంట్రాక్టర్లను అడిగితే సామాగ్రి ఇవ్వడం లేదని సమాధానం చెబుతున్నారని దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఓఆర్సి కింద దరఖాస్తు చేసుకున్న స్తంభాలు ఇవ్వడం లేదని చెప్పారు. తక్షణమే విద్యుత్ సామాగ్రి అందించి రైతులకు విద్యుత్ ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం డివిజన్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, ఎం.రవినాయక్, రైతు సంఘం నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్రెడ్డి, పి.గోవర్ధన సైదమ్మ కొన్ రెడ్డి వెంకట్ రెడ్డి, కందుకూరి రమేష్, పిల్లుట్ల సైదులు, నాగురుహుస్సేన్, చౌగాని వెంకన్న, నాగేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి**సూర్యాపేట మే 27. గండూరి జానకమ్మ మెమోరియల్ గౌట్ హై స్కూల్ 2009-2010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు విద్యార్థులతో పాటు అప్పటి ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఆ రోజుల్లో గడిపిన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా మార్చిన ప్రతి గురువుకు పేరుపేరునా శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. తరగతి గదిలో ఆడిన ఆట పాటలు. ఆకతాయితనంతో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకొని సరదాగా మాట్లాడుకున్నారు. ఇక్కడే పుట్టి ఎక్కడెక్కడో స్థిరపడిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించుకున్నారు. కష్టం వస్తే తోబుట్టువు లాగా మేమున్నామని భరోసా ఇచ్చారు. ఒకరినొకరు కన్నీళ్లు పెట్టుకున్నారు. అందరూ కలిసి ఆటపాటలతో ఎంజాయ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. దీపక్ రెడ్డి, వెంకటరామ నరసయ్య , శ్రావణ్ కుమార్, అంజయ్య, నరహరి, పద్మ, రాములు, శివలింగయ్య, సంజీవరెడ్డి, శ్రీను. పూర్వ విద్యార్థులు డి. మహేష్, ఎస్కే నసీరుద్దీన్ బాబా, %ష్త్ర%. సాయి, పవన్, సందీప్, స్వాతి, శాంతి,జ్యోతి నాగజ్యోతి,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

